# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో **(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
**& చైతన్య గళం** ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 321 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శనివారం | 4-1-2025 | వెల : .రూ. 5.00


## వీలైనంత త్వరగా ట్రిపుల్ ఆర్

# భూసేకరణ






- నాగ్‌పూర్ నుంచి విజయవాడ కారిడార్‌లో త్వరగా పూర్తి
- అటవీ, ఆర్ అండ్ బి అధికారులతో సమన్వయం
- రెండు శాఖల్లో ఒక్కో అధికారి నియామకం
- ప్రతి గ్రామం నుంచి మండల కేంద్రానికి బిటి రోడ్డు
- రీజినల్ రింగ్ రోడ్డుపై సమిక్షలో సీఎం రేవంత్

**ప్రతి గ్రామం నుంచి మండల కేంద్రానికి బిటి రోడ్డు**

**హైదరాబాద్,జనవరి 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

రీజినల్ రింగ్ రోడ్డు కోసం భూసేకరణ పక్రియ వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. నాగ్‌పూర్ నుంచి విజయవాడ కారిడార్ కోసం జిల్లాల్లో అసంపూర్తిగా మిగిలిన భూసేకరణ పక్రియను సంక్రాంతిలోగా పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు.సచివాలయంలో ఆర్‌ఆర్‌ఆర్, జాతీయ, రాష్ట్ర రహదారులపై అధికారులతో సీఎం సమిక్ష నిర్వహించారు. భూ సేకరణపై అటవీ శాఖ పరిధిలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని

-మిగతా 2 లో



## ఢిల్లీపై ప్రధాని వరాల జల్లు

### రూ.4,500 కోట్ల విలువైన వివిధ పథకాల ప్రారంభం

**న్యూఢిల్లీ,**

ఢిల్లీ రాష్ట్ర ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ నేడు రూ.4,500 కోట్ల విలువైన వివిధ పథకాలను కానుకగా అందించనున్నారు. ప్రధాని మోదీ శుక్రవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, శంకుస్థాపన చేసారు. 'అందరికీ హౌసింగ్' ప్రతిజ్ఞలో భాగంగా, ఢిల్లీలోని అశోక్ విహార్‌లోని స్వాభిమాన్ అపార్ట్‌మెంట్‌లో ఇన్-సిటు స్లమ్ రిహాబిలిటేషన్ ప్రాజెక్ట్ కింద మురికివాడల కోసం నిర్మించిన

-మిగతా 2 లో



## రైతుబంధు పథకాన్ని కాంగ్రెస్ బొంద పెట్టింది

- రైతుబంధు రూపంలో రూపాయి కూడా రైతులకు ఇవ్వలేదు
- 73 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశారు కేసీఆర్
- రైతులు యాచించాలని రేవంత్‌రెడ్డి కుట్ర : కేటీఆర్

**హైదరాబాద్,**

కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతుబంధు పథకాన్ని బొంద పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రైతులు యాచించాలని రేవంత్ రెడ్డి అంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో

-మిగతా 2 లో



## నేను ఎలా జీవిస్తున్నానో ప్రజలకు తెలుసు

- కావాలంటే అద్దాల మేడలో ఉండేవాడ్నీ : ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

మోదీ తన కోసం ఏమీ నిర్మించుకోలేదన్న విషయం ఈ దేశ ప్రజలకు తెలుసు అని, కానీ పేద ప్రజల కోసం మాత్రం నాలుగు కోట్ల ఇళ్లు నిర్మించినట్లు ప్రధాని తెలిపారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. నేను కూడా అద్దాల మేడ కట్టుకునేవాడిని అంటూ ఆమ్ ఆద్మీ పార్టీని ఆయన విమర్శించారు. ఇటీవల నిర్మించిన ఢిల్లీ సీఎం నివాసం కోసం భారీ మొత్తంలో ఖరీదైన వస్తువులను

-మిగతా 2 లో

## అధికారమత్తు దిగడంతో ప్రజలు గుర్తుకొస్తున్నారు

- పదేండ్లలో బీసీల కోసం మాట్లాడని వాళ్ల మొసలి కన్నీళు
- బిసి బిడ్డ ఈటెల రాజేందర్‌ను మెడపట్టి గెంటారు
- కవిత బిసి డిక్లరేషన్‌పై మంత్రి పొన్న ప్రభాకర్ ఎద్దేవా



**హైదరాబాద్,జనవరి 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

అధికారమత్తు దిగడంతో ప్రజలు గుర్తుకొస్తున్నారని...పదేండ్లలో బీసీల కోసం మాట్లాడని వాళ్ల మొసలి కన్నీళ్లు పెట్టుకుంటున్నారని...బిసి బిడ్డ ఈటెల రాజేందర్‌ను మెడపట్టి గెంటిన విషయం మరచి పోయారన,కవిత బిసి డిక్లరేషన్‌పై మంత్రి పొన్న ప్రభాకర్ ఎద్దేవా చేశారు. బీసీ డిక్లరేషన్‌కు సంబంధించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. బీసీల కోసం మాట్లాడుతున్నందుకు సోదరి కవితకి

-మిగతా 2 లో



## మెడికల్ సీట్లు ఖాళీగా ఉండడానికి వీల్లేదు

### రాష్ట్రాలకు సుప్రీం కీలక ఆదేశాలు

**న్యూఢిల్లీ,**

వైద్య కళాశాలల్లో మెడికల్ సీట్లు ఖాళీగా ఉండటానికి వీల్లేదని ,మెడికల్ సీట్లకు సంబంధించి సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వాలతో సహా ఇతర భాగస్వామ్య పక్షాలతో చర్చలు జరిపి చర్యలు తీసుకోవాలని

-మిగతా 2 లో



## మరింత ఆలస్యంగా మంత్రివర్గ విస్తరణ

**హైదరాబాద్,**

రాష్ట్రంలో మంత్రి వర్గ విస్తరణ ఆరడుగులు ముందుకు, మూడు అడుగులు వెనక్కి అన్న చందంగా మారింది. ప్రజా పాలన పేరుతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ సంవత్సరం పూర్తయినా మంత్రి వర్గ విస్తరణ చేపట్టడం లేదు. కీలకమైన శాఖలు సీఎం రేవంత్ రెడ్డి వద్దే

-మిగతా 2 లో

## ఇది ప్రజాప్రభుత్వం కాదు..కోతల ప్రభుత్వం



- రైతు భరోసాపై మరోమారు మోసం చేసే యత్నం
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్,జనవరి 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ఇది ప్రజా ప్రభుత్వం కాదు.. ప్రజలను మోసం చేసే ప్రభుత్వమని కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ చేతల ప్రభుత్వం కాదు మాటల ప్రభుత్వం, కోతల ప్రభుత్వమని మండిపడ్డారు. రైతు భరోసా లో కోతలు పెట్టే కుట్రలు చేస్తున్నారని ఆయన అన్నారు. రైతులు, రైతు కూలీలు, కౌలు రైతులు ఎందరు ప్రభుత్వం దగ్గర డేటా ఉందని, దద్దమ్మ ప్రభుత్వం రైతుల నుండి

-మిగతా 2 లో

# వీలైనంత త్వరగా ట్రిపుల్ ఆర్ భూసేకరణ

(మొదటి తరువాయి)

తెలిపారు. అటవీ, ఆర్‌అండ్‌బీ శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని, రెండు శాఖలు ప్రత్యేక అధికారులను నియమించాలని రేవంత్‌రెడ్డి సూచించారు. రాష్ట్రంలో ప్రతి గ్రామం నుంచి మండల కేంద్రానికి బీటీ రోడ్డు ఉండాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. భవిష్యత్ అవసరాలను పరిగణనలోకి తీసుకొని రోడ్డు వెడల్పు ఉండేలా డిజైన్ చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం కోసం విడతల వారీగా నిధులు విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. నాగ్ పూర్-విజయవాడ కారిడార్‌కు సంబంధించి తెలంగాణ జిల్లాల్లో అసంపూర్తిగా మిగిలిన భూసేకరణ ప్రక్రియను సంక్రాంతిలోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అటవీశాఖ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. అటవీశాఖ, ఆర్ అండ్ బీ శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని,రెండు శాఖల్లో ఒక్కో అధికారిని ఇందుకు ప్రత్యేకంగా నియమించాలని సూచించారు. రెండు శాఖలు సమావేశమై సంబంధిత శాఖల పరిధిలోని భూసేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో ప్రతీ గ్రామం నుంచి మండల



కేంద్రానికి బీటీ రోడ్డు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రోడ్డు వెడల్పు ఉండే విధంగా డిజైన్ చేయాలని సూచించారు. కొత్త గ్రామపంచాయతీలతో సహా ప్రతీ గ్రామం నుంచి మండల కేంద్రానికి బీటీ రోడ్డు ఉండాల్సిందేనని ఆదేశించారు. ఇందుకు సంబంధించి విడతల వారీగా నిధులు విడుదల చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇక ఏ గ్రామానికి రోడ్డు లేదనే మాట వినబడొద్దని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క పాల్గొన్నారు.

# రైతుబంధు పథకాన్ని కాంగ్రెస్ బొంద పెట్టింది

(మొదటి తరువాయి)

మాట్లాడారు..తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో 2014లో టీఆర్ఎస్ ప్రభుత్వం రైతును రాజు చేయాలని, వ్యవసాయాన్ని స్థిరికరించాలని, ఎవరూ ఆలోచించని విధంగా విప్లవాత్మకమైన పథకానికి రూపకల్పన చేశారు. రైతుల మీద ప్రేమ ఉండే నాయకుడు కాబట్టి.. కేసీఆర్ రైతుకు పెట్టుబడి ఇవ్వాలని ఆలోచన చేశారు. దాన్ని అమలు చేశారు. ఒకసారి కాదు.. వరుసగా 11 సీజన్లకు దరఖాస్తు, దండం పెట్టే అక్కర్లేకుండా.. నేరుగా వారి ఖాతాల్లో నిధులు జమ చేశారు. రూ. 73 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశారు కేసీఆర్. 12వ సీజన్ వేసేందుకు పైసలు జమ చేశాం. దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీ ఈసీకి ఉత్తరం రాసి



ఆపారు అని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏడాది దాటిపోయినా రైతుబంధు రూపంలో రూపాయి కూడా రైతులకు ఇవ్వలేదు. 12వ సీజన్ కింద రూ. 7500 కోట్లు మేమే వేసేటోళ్లం. మేం దాచిపెట్టిన రూ. 7500 కోట్లను వాళ్లు రైతుల ఖాతాల్లో వేశారు. కొత్తగా ఇవ్వకపోగా.. వరంగల్‌లో రైతు డిక్లరేషన్ పేరిట బిల్డప్ ఇచ్చారు. రైతులను రాజులను చేస్తాం అని రాహుల్ గాంధీ చేత ఉపన్యాసాలు ఇప్పించారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా ఇస్తామన్నారు. ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ, బోనస్ రూ. 500, రైతు కూలీలకు రూ. 12 వేలు ఇస్తామన్నారు. ఇది రైతు డిక్లరేషన్ వాగ్దానాలు అని కేటీఆర్ గుర్తు చేశారు.

## అధికారమత్తు దిగడంతో
# ప్రజలు గుర్తుకొస్తున్నారు

(మొదటి తరువాయి)

అభినందనలు అని అన్నారు. నాయకత్వం మధ్య గ్యాప్ ఉందనే కవిత మీటింగ్ పెట్టారని వ్యాఖ్యలు చేశారు. కవిత గతంలో బతుకమ్మ, తర్వాత జాగృతి ఇప్పుడు బీసీ నినాదం అందుకున్నారన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ..కొందరికి అధికారం మత్తు దిగి మస్తు గుర్తుకొస్తాయంటూ సెటైర్ విసిరారు. బీఆర్ఎస్ తమ పార్టీ పదవుల్లో బీసీలకు అవకాశమివ్వాలన్నారు. పార్టీ ఓనర్లలో తాను ఒకడిని అని ఈటెల రాజేందర్ అన్నందుకు మెడలు పట్టి బయటకి పంపారని విమర్శించారు. కవిత చేసే పనికి కొంత సంతోషం, కొంత బాధ కలుగుతోందన్నారు. పదేండ్లలో బీసీల కోసం మాట్లాడని వాళ్లు ఈరోజు మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు.బలహీన వర్గాలకు అవకాశం ఇవ్వకుండా తొక్కి పెట్టిన వాళ్లు ఈరోజు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మా పార్టీలో బలహీన వర్గాలకు అన్యాయమైతే పార్టీలో చర్చిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో బీసీలకు అన్యాయం జరిగితే మాట్లాడే అవకాశం ఉందా? అని ప్రశ్నించారు. బీసీల శక్తి గుర్తించారు కాబట్టే కవిత బీసీ రాగం ఎత్తుకున్నారన్నారు. కవిత మీటింగ్‌కు జనాల కోసం బ్రతిమాలాడుతున్నారని సెటైరికల్ కామెంట్స్ చేశారు. న్నికల సమయంలో తప్పా బీఆర్ఎస్ బీసీల కోసం ఏమైనా చేసిందా అని నిలదీశారు. ప్రగతి భవన్‌కు జ్యోతి రావ్ పూలే పేరు పెట్టుకున్నామని.. సావిత్రి భాయి పూలే జయంతిని మహిళా టీచర్ల దినంగా ప్రకటించామని తెలిపారు. కులగణన రిపోర్ట్ పబ్లిక్ డొమైన్‌లో పెడుతామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఎవరెంతో వారికి అంత అని రాహుల్ గాంధీ చెప్తున్నారన్నారు. రాజకీయ ప్రయోజనం కోసం బీసీలను ఉపయోగించుకుంటే ఊరుకోమని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు.

# ఇది ప్రజాప్రభుత్వం కాదు..
# కోతల ప్రభుత్వం

(మొదటి తరువాయి)



దరఖాస్తులు ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. ఫసల్ భీమా ఊసే లేదు.. రైతు భరోసా కింద ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని కిషన్ రెడ్డి విమర్శించారు. రైతుల మీద అక్రమ కేసులు పెట్టీ? రైతులకు సంకెళ్లు వేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని, అప్పుడు బీఆర్ఎస్ రైతులకు సంకెళ్లు వేస్తే ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు వేస్తుంది సంకెళ్ళు అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతులకు అండగా ఉందని, నవంబర్ 30 న నాలుగో విడత రుణమాఫీ చేస్తున్నట్టు రేవంత్ రెడ్డి ప్రకటించారన్నారు కిషన్ రెడ్డి. ఆ డబ్బులు ఇంకా రైతుల అకౌంట్ లలో చేరలేదని, ఇంకా నాలుగు సంవత్సరాలు అయిన రుణమాఫీ కాదని ఆయన సెటైర్లు వేశారు. కనీస మద్దతు ధర కొన్ని పంటల మీద 80 శాతం మోడీ ప్రభుత్వం పెంచిందని, కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తున్నా.. ధాన్యం కొనుగోలు లో ఈ ప్రభుత్వం వైఫల్యం చెందింది? ఇది నేరపూరిత చర్య అని కిషన్ రెడ్డి ఆరోపించారు. ప్రైవేట్ రైస్ మిల్లర్ లతో ఒప్పందం కుదుర్చుకుని రైతులకు అన్యాయం చేస్తుందని, రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందన్నారు. ఈ ప్రభుత్వానికి అధికారుల మీద అజమాయిషీ లేదా అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# మరింత ఆలస్యంగా
# మంత్రివర్గ విస్తరణ

(మొదటి తరువాయి)



ఉండటంతో పాలన పడకేసింది. ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి లేకపోవడంతో గురుకులాల పరిస్థితి దారుణంగా మారింది. సరైన పర్యవేక్షణ, పాలన వైఫల్యంతో విద్యార్థులు పిట్టల్లా రాలిపోతున్నారు. కాగా, గత కొన్ని నెలలుగా విస్తరణపై కొనసాగుతున్న ఊహాగానాలు కొనసాగుతున్నాయి. అయితే విస్తరణ మరింత ఆలస్యం అయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. డిసెంబరు ఆఖరులోగా జరిగే అవకాశం ఉందంటూ మంత్రులు సైతం ప్రకటనలు చేయడం.. అధిష్ఠానంతో చర్చలు.. విస్తరణ ఉంటుందని అంతా భావించినా, తాజా పరిణామాలను బట్టి అలాంటి పరిస్థితులు కనిపించడం లేదు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉండటం, ఈ నెల మూడో వారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం విదేశీ పర్యటనకు వెళ్లటం, ఆ తర్వాత ఫిబ్రవరిలో బడ్జెట్ సమావేశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో జనవరిలో మంత్రివర్గ విస్తరణకు అవకాశాలు తక్కువేనని కాంగ్రెస్ ముఖ్యనేతలు అభిప్రాయపడుతున్నారు. దీంతో పార్టీ కోసం పని చేసిన ఆశావహులు తీవ్ర నిరాశలో కూరుకుపోతున్నారు. ప్రతి పనికి ఢిల్లీ అధిష్టానంపై ఆధారపడటంపై అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో పాలన పడకేయడంతో ప్రజలు ఎక్కడికక్కడ నిలదీస్తుంటే సమాధానం చెప్పలేకపోతున్నామని కాంగ్రెస్ నాయకులు వాపోతున్నారు. 5

## ఢిల్లీపై ప్రధాని
# వరాల జల్లు

(మొదటి తరువాయి)

కొత్త ఎ÷-లాట్‌లను ప్రధాని మోదీ శుక్రవారం సందర్శించారు. ఢిల్లీలో ర్యాలీకి ముందు ప్రధాని మోడీ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియోను పోస్ట్ చేశారు. ఢిల్లీ ప్రజలకు మెరుగైన అవకాశాలు, నాణ్యమైన జీవితాన్ని అందించాలనే మా అచంచలమైన నిబద్ధత ఈ రోజు ప్రారంభించబడుతున్న ప్రాజెక్టులలో ప్రతిబింబిస్తుందని రాసుకొచ్చారు. ఢిల్లీలోని అశోక్ విహార్‌లో మురికివాడల కోసం కొత్తగా నిర్మించిన 1,675 ఫ్లాట్‌లను ప్రధాని మోడీ ప్రారంభించి, అర్హులైన లబ్దిదారులకు స్వాభిమాన్ అపార్ట్‌మెంట్ల తాళాలను అందజేసారు. కొత్తగా నిర్మించిన ఎ÷-లాట్‌ల ప్రారంభోత్సవం ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా రెండవ విజయవంతమైన ఇన్-సిటు స్లమ్ పునరావాస ప్రాజెక్ట్‌ను పూర్తి చేసింది. ఈ ప్రాజెక్ట్ ముఖ్య లక్ష్యం ఢిల్లీలోని మురికివాడల నివాసులకు తగిన సౌకర్యాలతో మెరుగైన, ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించడం. ఇక ఎ÷-లాట్స్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.25 లక్షలు వెచ్చించగా.. అర్హులైన లబ్దిదారులు మొత్తం సొమ్ములో 7 శాతం లోపే చెల్లించనున్నారు. అలాగే ఢిల్లీ యూనివర్శిటీలో రూ.600 కోట్ల కంటే ఎక్కువ వ్యయంతో మూడు కొత్త ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. ఇది తూర్పు ఢిల్లీలోని సూరజ్మల్ విహార్ లోని తూర్పు క్యాంపస్‌లో ఒక అకడమిక్ బ్లాక్, ద్వారకలోని పశ్చిమ క్యాంపస్‌లో ఒక అకడమిక్ బ్లాక్‌ని కలిగి ఉంటుంది. అలాగే నజఫ్‌గఢ్‌లోని రోషన్‌పురాలోని వీర్ సావర్కర్ కళాశాల భవనం కూడా ఉంది. వీటిలో విద్య కోసం అత్యాధునిక సౌకర్యాలు కల్పించనున్నారు.

# నేను ఎలా జీవిస్తున్నానో ప్రజలకు తెలుసు

(మొదటి తరువాయి)



వాడారు. దానిపై ఆరోపణలు వస్తున్నాయి. పబ్లిక్ వర్క్స్ శాఖ రిలీజ్ చేసిన ఇన్వెంటరీలో విస్తుపోయే లెక్కలు ఉన్నాయి. సీఎం బంగ్లా కోసం చాలా హైఎండ్ ఎలక్ట్రానిక్ వస్తువుల్ని వాడినట్లు ఉన్నది. దీంతో బీజేపీ, ఆమ్ ఆద్మీ మధ్య రాజకీయ వేడి చెలరేగింది. గత పదేళ్ల నుంచి ఢిల్లీని ఆపద చుట్టేసిందని, అన్నాహజారేను ముందు పెట్టి, కొందరు నిజాయితీలేని వాళ్ల ఢిల్లీని ఆపదలోకి నెట్టేశారని, ఆప్ పార్టీ.. ఢిల్లీపై ఆపదలా పడి, మొత్తం దోచేసుకుంటోందని ప్రధాని విమర్శించారు. రాజకీయ, ఆర్థిక స్థిరత్వానికి ఇండియా సింబల్‌గా మారిందన్నారు. 2025లో భారత పాత్ర మరింత బలపడిందన్నారు. ఈ ఏడాది ప్రపంచ పట్టికలో ఇండియాను మరింత ఉన్నత స్థానంలో నిలపాలన్నారు. ఇండియాను అతిపెద్ద ఉత్పత్తి దేశంగా మార్చాలన్నారు. ఢిల్లీ అభివృద్ధికి ఇది చాలా ముఖ్యమైన రోజు అని ప్రధాని మోదీ తన ట్వీట్‌లో వెల్లడించారు. జుగ్గి-జోప్రి అర్బన్ రీడెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు చెందిన 1675 ఫ్లాట్లను ప్రధాని మోదీ ఆవిష్కరించారు. అశోక్ విహార్ ఏరియాలోని స్వాభిమాన్ అపార్ట్‌మెంట్‌లో నిర్మించిన ఈబ్ల్యూఎస్ ఫ్లాట్లకు చెందిన లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందజేశారు.

# మెడికల్ సీట్లు ఖాళీగా ఉండడానికి వీల్లేదు

(మొదటి తరువాయి)



కేంద్రాన్ని ఆదేశించింది. దీనిపై ఏర్పాటు చేసిన కమిటీ సిఫార్సులను పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. వైద్య విద్యకు సంబంధించి సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో దాదాపు వెయ్యికి పైగా సీట్లు ఖాళీగా ఉండటంపై ఏప్రిల్ 2023లో సుప్రీం కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఓ వైపు సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో వైద్యుల కొరత ఉండటం, మరోవైపు ఇలా సీట్లు మిగిలిపోవడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. దీంతో చర్యలు చేపట్టిన కేంద్ర ప్రభుత్వం.. ఈ అంశంపై అధ్యయనం చేసేందుకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అధ్యక్షతన అన్ని రాష్ట్రాలు, ప్రైవేటు మెడికల్ కాలేజీల ప్రతినిధులతో ఓ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ తాజాగా కొన్ని సిఫార్సులు చేయడంతో ఇదే విషయాన్ని సుప్రీం కోర్టుకు కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది. ఈ అంశానికి సంబంధించిన పిటిషన్‌ను నేడు విచారించిన జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం.. మెడికల్ సీట్లు ఖాళీగా ఉండకూడదని స్పష్టం చేసింది. వివిధ భాగస్వామ్య పక్షాలతో సమావేశం ఏర్పాటు చేసి, ఆ తర్వాత ఓ కచ్చితమైన ప్రతిపాదనతో వస్తే బాగుంటుందని అభిప్రాయపడింది. ఈ మేరకు కేంద్రాన్ని ఆదేశించిన న్యాయస్థానం.. మూడు నెలల్లో పూర్తి చేయాలని పేర్కొంటూ తదుపరి విచారణ ఏప్రిల్‌లో చేపడతామని తెలిపింది. 3

## తెలుగు పంచాంగం 4/1/2025,

**సమయ సమాచారం:**
సూర్యోదయం: ఉదయం 6:50
సూర్యాస్తమయం: సాయంత్రం 5:50
**తిథి:**
శుక్ల పక్ష పంచమి
ప్రారంభం: జనవరి 3 ఉదయం 4:14
ముగింపు: జనవరి 4 ఉదయం 4:10
**నక్షత్రం:**
ధనిష్ఠా
ప్రారంభం: జనవరి 2 రాత్రి 11:10
ముగింపు: జనవరి 3 రాత్రి 11:41
**శుభ సమయాలు:**
అమృతకాలం: ఉదయం 10:24 నుండి 12:00 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:58 నుండి 12:42 వరకు
**అశుభ సమయాలు:**
రాహుకాలం: ఉదయం 9:33 నుండి 10:55 వరకు
యమగండం: మధ్యాహ్నం 1:43 నుండి 3:05 వరకు
**దుర్ముహూర్తం:**
ఉదయం 6:50 నుండి 7:32 వరకు
మధ్యాహ్నం 2:50 నుండి 3:32 వరకు
వర్జ్యం: రాత్రి 5:04 నుండి 6:37 వరకు

# ఆమనగల్లు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ నాయకుల నిరసన




**ఆమనగల్లు, జనవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు మున్సిపాలిటీలో గత మున్సిపాలిటీ ఎన్నికల సమయంలో బిజెపి నాయకులు పేదలకు 2000 ఇండ్లు మంజూరు చేస్తామని ప్రధానమంత్రి ఆవాస్ యోజన స్కీమ్ లో భాగంగా ప్రకటించారు. అయితే, ఇప్పటివరకు ఈ ఇండ్లు ఇవ్వకపోవడం పట్ల బిఆర్ఎస్ నాయకులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు డా. పత్యా నాయక్ మాట్లాడుతూ, బిజెపి మున్సిపల్ పాలకవర్గం చివరి దశకు చేరుకున్నప్పటికీ పేదలకు ఇండ్లు ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మున్సిపాలిటీ కమిషనర్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు ఎంగలి రఘు, మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్, మాజీ వార్డ్ నెంబర్ వస్పుల సాయిలు, యూత్ వింగ్ ప్రెసిడెంట్ దేరంగుల వెంకటేష్, ఎనుమల్ల రమేష్, చంద్రు నాయక్, మున్సిపాలిటీ కార్యదర్శి వడ్డెమోని శివకుమార్, సైదులు గౌడ్, కొమ్ము ప్రసాద్, వస్పుల రంజిత్, జగన్, లండం యాదయ్య, వరికుప్పల గణేష్, మహేష్ నేత, బయ్య దేవేందర్, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన బిఆర్ఎస్



**ఆమనగల్లు, జనవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆమనగల్లు పట్టణంలో జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు డా.పత్యా నాయక్ మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే మహిళాభ్యుదయం కోసం చేసిన కృషిని కొనియాడారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు ఎంగలి రఘు, మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్, మాజీ వార్డ్ నెంబర్ వస్పుల సాయిలు, యూత్ వింగ్ ప్రెసిడెంట్ దేరంగుల వెంకటేష్, ఎనుమల్ల రమేష్, చంద్రు నాయక్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ రమేష్ నాయక్, మున్సిపాలిటీ కార్యదర్శి వడ్డెమోని శివకుమార్, సైదులు గౌడ్, కొమ్ము ప్రసాద్, వస్పుల రంజిత్, జగన్, లండం యాదయ్య, వరికుప్పల గణేష్, మహేష్ నేత, బయ్య దేవేందర్, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**కడ్తాల్, జనవరి 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సిలువేరు మాధవులు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో ఎర్రోళ్ల రాఘవేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా బస్టాప్, ప్రజా చౌక్ వద్ద ఉన్న సావిత్రిబాయి జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలోని రుగ్మతలను రూపుమాపడం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రోళ్ల రాఘవేందర్ స్థానిక ఉపాధ్యాయులను సన్మానించి, విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, చాక్లెట్స్, పండ్లను అందజేశారు. వివిధ రంగాల ప్రముఖులు, వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక యువకులు, ప్రజలు ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ



కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ హెచ్ఎం జంగయ్య, భీముడు, మూర్తి, కౌసల్య, బాగ్యమ్మ, బుచ్చమ్మ, పార్వతి, విజయ్, యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్, మల్లయ్య, వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సిలువేరు మాధవులు, అన్మాస్పల్లి ఆర్ కుమార్ గౌడ్, తెలంగాణ ఉద్యమకారుడు కంటెకర్ వెంకటేష్, మూడ యాదగిరి, కడ్తాల్ మండల వి హెచ్ పి ఎస్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, కారు కొండ మహేశ్వర్, గండి కోట శేఖర్, షరీఫ్, పోతగళ్ళ మురళీ, కావలి కుమార్, క్యామ మహేష్, సిద్ది గారి పర్వతాలు, తుప్పరి వెంకటేష్, దుడ్డు నాగరాజు, ఇమ్రాన్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో పాత్రికేయుల పాత్ర కీలకం

**-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**-ద హన్స్ ఇండియా క్యాలెండర్ ఆవిష్కరణ**

**షాద్ నగర్, జనవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సమాజంలో పాత్రికేయుల పాత్ర అత్యంత కీలకమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ద హన్స్ ఇండియా దినపత్రిక ( Hmtv ) 2025 క్యాలెండర్ ను సీనియర్ జర్నలిస్ట్, ద హన్స్ ఇండియా షాద్ నగర్ ఇంచార్జి నీరటి శివ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ నిరంతరం ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా పాత్రికేయులు పనిచేయడం జరుగుతుందని అన్నారు. వాస్తవాలను వార్తల రూపంలో నిర్భయంగా రాసి నిజాలను నిగ్గు తేల్చాల్సిన అవసరం పాత్రికేయులపై ఉందని అన్నారు. మెరుగైన సమాజ స్థాపన లో మీడియా పాత్ర ఎంతో కీలకమని వివరించారు. ప్రజా



సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్తూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ద హన్స్ ఇండియా దినపత్రిక మరింత ముందుకు వెళ్లాలని, మీడియా రంగంలో అగ్రగామిగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. అదేవిధంగా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. 2025 నూతన సంవత్సరంలోఎలాంటి అవరోధాలు, ఇబ్బందులు రాకుండా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలకు, ద హన్స్ ఇండియా పత్రిక యాజమాన్యానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

# తగ్గేదేలే అంటోన్న ఇస్రో..

**-ఒకటి కాదు రెండు కాదు..10 ప్రయోగాలకు ఇస్రో శ్రీకారం..!**

**హైదరాబాద్ జనవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
2025లోనూ అస్సల్ తగ్గేదేలే అంటోంది భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో). 2024 ఇచ్చిన జోష్‌తో 2025లోనూ మరిన్ని కీలక ప్రయోగాలకు శ్రీకారం చుట్టబోతోంది. ఒకటి రెండు కాదు ఏకంగా పది ప్రయోగాలకు గ్రౌండ్ వర్క్ చేస్తోంది ఇస్రో. ఈ ఏడాది ఇస్రో నాలుగు పిఎస్ఎల్వీ, మరో నాలుగు జీఎస్ఎల్వీ, మూడు జీఎస్ఎల్వీ మార్క్ 3 ప్రయోగాలు చేపట్టబోంది ఇస్రో. దీంతో 2025లో కూడా అస్సల్ తగ్గేదేలే అంటున్నారు భారత శాస్త్రవేత్తలు. 2025లో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో మరింత దూకుడుగా ప్రయోగాలు చేపట్టబోతోంది. ఇప్పటికే చంద్రయాన్, ఆదిత్య ఎల్-1 మిషన్‌తో ఇస్రో ఖ్యాతి ప్రపంచవ్యాప్తంగా మార్మోగింది. అగ్రరాజ్యాల సరసన తలెత్తుకుని నిలబడేలా స్థాయికి వెళ్లింది. సొంత ఉపగ్రహాలనే కాదు%% విదేశీ శాటిలైట్స్‌నూ నింగిలోకి పంపి కమర్షియల్‌గానూ సూపర్ సక్సెస్ అయ్యింది ఇస్రో. అలాగే 2025లో కూడా ప్రపంచం మొత్తం నివ్వెరపోయేలా.. అంతా ఇస్రో వైపు చూసేలా ప్రయోగాలు చేస్తామంటున్నారు శాస్త్రవేత్తలు. ఈ ఏడాది ఇస్రో నాలుగు పిఎస్ఎల్వీ, మరో నాలుగు




జీఎస్ఎల్వీ, మూడు జీఎస్ఎల్వీ మార్క్ 3 ప్రయోగాలు చేపట్టబోంది ఇస్రో. ఇందులో అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసాతో కలిసి ఇస్రో నీసాఆర్ ప్రయోగం చేపట్టబోతోంది. ఇప్పటికే దీని బడ్జెట్ 12వేల 505 కోట్లుగా ప్రకటించారు. ఫిబ్రవరి లేదా మార్చిలో ఈ ప్రయోగం ఉండే ఛాన్స్ ఉంది. ఈ నాసా ఇస్రో సింథటిక్ అపర్చర్ రాడార్ తక్కువ భూకక్ష్యలో తిరుగుతూ భూమిని 12 రోజుల్లో చుట్టేయగలదు. ఇది భూమికి సంబంధించిన విలువైన సమాచారాన్ని అందిస్తుంది. భూమిపై ఉన్న సముద్రాల్లో వచ్చే మార్పులు, భూకంపాలు, సునామీలు వంటి ప్రకృతి విపత్తులను వెంటనే పసిగట్టి సమాచారం ఇస్తుంది. అవసరమైతే శాటిలైట్ చిత్రాలను పంగలదు. దీంతో ఈ ప్రయోగాన్ని ఇటు ఇస్రో అటు నాసా అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఇక గత దశాబ్ధంగా ఇస్రో నాలుగు వందల మిలియన్ డాలర్ల ఆదాయాన్ని కమర్షియల్ శాటిలైట్ వెహికిల్స్‌ను లాంచ్ చేయడం ద్వారా సంపాదించింది. అమెరికాకు కూడా 172 మిలియన్ డాలర్ల రెవెన్యూ తెచ్చిపెట్టింది. ఇప్పుడు జీఎస్ఎల్వీ, పీఎస్ఎల్వీ, ఎస్ఎస్ఎల్వీ ప్రయోగాలతో సత్తా చాటనుంది. ఎన్‌వీఎస్ 2 నేవిగేషన్ శాటిలైట్, ఎల్‌వీయమ్ 3 అండ్ ఎమ్5 మిషన్‌ను కూడా షెడ్యూల్ చేసింది. దీంతో 2025లో కూడా అస్సల్ తగ్గేదేలే అంటున్నారు శాస్త్రవేత్తలు.

# విద్యతోనే వనితకు విముక్తి సాధ్యమన్న పూలే

**కేసముద్రం, జనవరి 3, (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో శుక్రవారం తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో యాకాంతం గౌడ్ మాట్లాడుతూ విద్యతోనే వనితకు విముక్తి సాధ్యమన్న సామాజిక స్ఫూర్తితో ఉపాధ్యాయురాలిగా మారి అణగారిన జీవితాలకు అక్షరాలను పరిచయం చేసిన అక్షర జ్యోతి,బడుగుల బ్రతుకుల్లో చైతన్యం నింపిన తేజో మూర్తి,ఆడపిల్లల పట్ల వివక్షను నిరసించిన పోరాట స్ఫూర్తి సావిత్రిబాయి పూలే అన్నారు.దళిత,బహుజన,స్త్రీ జనోద్ధరణకు,మహిళా విద్యకు తన జీవితాన్ని అంకితం చేసిన త్యాగమయి సావిత్రిబాయి పూలే జన్మ దినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహించడం నిజంగా గర్వించదగ్గ విషయం అన్నారు.

# ఆడబిడ్డల చదువుకై అక్షర సమరం చేసిన చదువుల తల్లి సావిత్రి పూల

-టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్.... ఉప్పల శ్రీనివాస్ గుప్త



ఎల్బీనగర్ జనవరి 03 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ౹౹ ఆడబిడ్డల చదువుకై అక్షర సమరం చేసిన చదువుల తల్లి సావిత్రి పూలే అని ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు.౹౹ శుక్రవారం నాగోల్ కృష్ణవేణి స్కూల్ లో జరిగిన సావిత్రి బాయి జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు, గొప్ప సంఘసంస్కర్త, రచయిత్రి, స్ఫూర్తి ప్రదాత శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

మహిళా విద్యకు ఆద్యురాలిగా నిలిచి, సమానత్వానికై పోరాడిన భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి సావిత్రి బాయి పూలే . కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మి కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ బాధ్యతగా విశ్వసించిన భర్త మహాత్మా జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడిచిన మహనీయురాలు. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం మహాత్మా జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణిగా సమాజం గుర్తించింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆమె జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం మనందరికీ గర్వకారణం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు పెద్దపూర బ్రహ్మయ్య ,కన్వీనర్ మద్దెల వినయ్ కుమార్ ప్రధాన కార్యదర్శి పగడాల ఎల్లయ్య ఉపాధ్యక్షులు శ్రీను గ్రేటర్ అధ్యక్షుడు కుంచాల బ్రహ్మయ్య ప్రధాన కార్యదర్శి ఆమనగంటి లక్ష్మణ్ ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ పగడాల లక్ష్మణ్ పెయింట్ అసోసియేషన్ డి వెంకటేష్ కే లాలు లక్ష్మయ్య వెంకటేష్ కృష్ణవేణి స్కూల్ విద్యార్థులు టీచర్స్ తదితరులు లు పాల్గొన్నారు.

# షాద్ నగర్ పట్టణంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు




షాద్ నగర్, జనవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్) : రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ పట్టణంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల భాగ్యనగర్ కాలనీలో నేడు సావిత్రీబాయి పూలే జన్మదిన వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మొదటగా పాఠశాల ప్రిన్సిపల్ రఫత్ సుల్తానగారు జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ పోలేగారు చేసిన కృషిని వివరించారు ప్రిన్సిపాల్ మాట్లాడుతూసావిత్రీబాయి పూలే, స్త్రీ విద్యలో అగ్రగామిగా పనిచేసిన భారతీయ స్మారకార్థం, ఆమె చేసిన కృషి నేటికీ ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తుంది.విద్యా వ్యవస్థలో, ముఖ్యంగా బాలికలు మరియు మహిళలకు పాఠశాలలో ప్రవేశం కల్పించడంలో మరియు వారికి సాధికారత కల్పించడంలో మహిళా విద్యావేత్తలు పోషించే కీలక పాత్రను ఈ రోజు గౌరవిస్తుంది. అని తెలియపరచారు. ఈ కార్యక్రమంలో భాగంగా సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాల తో అలంకరించి కేక్ కట్ చేసి సంబురాలను నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా పాఠశాలలో పనిచేసే మహిళా ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియపరచుకున్నారు

# ఉత్సాహంగా ఉల్లాసంగా కడ్తాల్ ప్రీమియర్ లీగ్-3



కడ్తాల్,జనవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్) కడ్తాల్ మండల కేంద్రంలో ఎంతో అట్టహాసంగా జరుగుతున్న కడ్తాల్ ప్రీమియర్ లీగ్-3 రెండో రోజు పోటీలలో భాగంగా శుక్రవారం పలుజట్లకు చెందిన క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా,ఉల్లాసంగా పోటీలలో పాల్గొన్నారు.కడ్తాల్ గ్రామంలోని అన్ని జట్లు తమ టీం స్పాన్సర్లతో పాల్గొన్నారు.క్రీడలలో గెలుపోటలు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని టోర్నమెంట్ నిర్వాహకులు ఈ సందర్భంగా క్రీడాకారులకు తెలిపారు.ఎంతో ఉత్సాహంగ జరుగుతున్న ఈ పోటీలు సంక్రాంతి పండుగను సంతరించుకున్నది.20 సంవత్సరాల క్రితం ఆడిన సీనియర్ క్రీడాకారులు పిప్పల్ల వెంకటేష్,గణేష్ గౌడ్,జగత్ రెడ్డి,పిప్పల్ల రాజు,మూడ రాజు,కందికంటి మల్లేష్ గౌడ్,కంటేకార్ శ్రీకాంత్ క్రీడా పోటీలలో పాల్గొని యువ క్రీడాకారులను ఎంతో ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో కడ్తాల్ ప్రీమియర్ లీగ్-3 ఆర్గనైజర్ కందికంటి అనిల్ గౌడ్(సన్నీ) నిర్వాహకులు వరికుప్పలరాజు,దేవేందర్ గౌడ్,సంతోష్ కుమార్,మూడ రవి,వరికుప్పల మల్లేష్,క్యామ రాజేష్,గండికోట శ్రీను,ఉపేందర్,కేశనిమహేష్,శివ గౌడ్,చేగురి మహేష్,భూపాల్,రాజు,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

కల్వకుర్తి, జనవరి 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్) కల్వకుర్తి పట్టణ పరిధిలోని జయప్రకాష్ నగర్ తండాలో అనుమానాస్పద స్థితిలో ఒకరు మృతి చెందినట్లు స్థానిక ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. మృతి చెందిన వ్యక్తి బాణావతి గోపాల్ (40) అనుమానాస్పద స్థితిలో తన ఇంటి వద్ద మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

# శంషాబాద్‌లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన టిఎస్ఎస్ఓ



శంషాబాద్, జనవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్) సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని శంషాబాద్ ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో టి ఎస్ ఎస్ ఓ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనివాస్ పాల్గొని మాట్లాడారు. లక్ష్మీనివాస్ గారు మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే మహిళల అభ్యున్నతికి దారి చూపిన మార్గదర్శి, గొప్ప సంఘసంస్కర్త, స్ఫూర్తి ప్రదాత అని పేర్కొన్నారు. ఆమె కులవివక్ష పితృస్వామిక పేదలపై పోరాడిన వీరనారి అని, విద్యతోనే వనితకు విముక్తి సాధ్యమన్న సామాజిక సంస్కర్త అని అన్నారు. ఆధునిక భారత మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే ఆడబిడ్డలకు అన్ని రంగాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు పలు కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. ఈ సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వం మహిళా విద్యకు ప్రాధాన్యం కల్పించి, వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. బహుజనుల పాలిట చదువుల తల్లి సావిత్రిబాయి పూలే గారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల సిబ్బంది, టిఎస్-ఎస్ఓ శంషాబాద్ కమిటీ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



-కోవిడ్ మహమ్మారి ఐదేళ్ల తర్వాత చైనా కొత్త 'మిస్టరీ' వైరస్ వ్యాప్తితో పోరాడుతోంది.

-శీతాకాలం సమీపిస్తున్న కొద్దీ చైనాలో శ్వాసకోశ వ్యాధులు, ముఖ్యంగా HMPV పెరుగుతోంది.

# మాజీ ఎమ్మెల్సీ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నారోజు కుమారస్వామి చారి



ఎల్బీనగర్ జనవరి 03 (నీలగిరి ఎక్స్ ప్రెస్ ) హైదరాబాద్ లో మాజీ ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్నె ప్రభాకర్ ను శుక్రవారం నాడు వారి నివాసం హైద్రాబాద్ లో మునుగోడు నియోజక వర్గం మర్రిగూడ మండలం యరగడ్లపల్లి గ్రామానికి చెందిన నారోజు కుమారస్వామి చారి శ్రీ శ్రీ విశ్వబ్రహ్మణ సంగం రాష్ట్ర అధ్యక్షులు మర్యాద పూర్వకంగా కలిసి వారికి పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కుమారస్వామితో పాటు పోలేపల్లి నరేష్ తదితరులు ఉన్నారు.

# సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు కృషి



ఇబ్రహీపట్నం జనవరి 03( నీలగిరి ఎక్స్ప్రెస్ ) భారత దేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు, అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా..ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అణగారిన వర్గాల హక్కుల కోసం జ్యోతి రావు పూలే గారితో కలిసి ఎంతోమందికి విద్యను అందించిన మహనీయులని కొనియాడారు. మన దేశంలో మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలిగా పనిచేసి నేటికీ ఎంతో మంది మహిళలకు ఆదర్శనీయమయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీపట్నం మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు, కమిషనర్ రవీందర్ సాగర్, మునిసిపల్ సిబ్బంది తదిరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప పూజలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి



కొత్తూరు, జనవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్) కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలోని అనంత పద్మనాభ స్వామీ దేవాలయంలో అయ్యప్ప స్వామి పూజ, ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గారు హాజరై పూజలో పాల్గొని అయ్యప్ప స్వాముల ఆశీస్సులు తీసుకున్నారు. విష్ణువర్ధన్ రెడ్డి గారి వెంబడి బిజెపి నాయకులు బాల్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఇంద్రసెన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో పకడ్బందీగా మధ్యాహ్నం భోజనం

ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశాలతో తనిఖీ చేసిన గ్రామస్తులు



కొత్తకోట, జనవరి 3(నీలగిరి ఎక్స్ప్రెస్) : దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జిఎంఆర్ ఆదేశాల మేరకు మీరాసిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మధ్యాహ్న భోజనాన్ని తానీఖి చేసి విద్యార్థులను అడిగి మంచి చెడులను గ్రామస్తులు తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందే అన్ని జాగ్రత్తలు పాటించి మంచి పౌష్టికాహారన్ని అందజేయాలని వంట వర్కర్స్ కు వారు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు సాయి రెడ్డి, నీలవర్ధన్ రెడ్డి, కిరణ్ రెడ్డి, మహేశ్ రెడ్డి , కర్నాటి నందుకుమార్ రెడ్డి , రాజేష్, కర్ణకర్ , యం రావి కుమార్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.

-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.

-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.

-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం చేసిన మహిళామూర్తులు

-తండ్రి సొనాయిల శ్రీనివాసులు 6 వ వర్ధంతి సందర్భంగా రక్తదానం చేసిన కూతుర్లు

-మానవసేవయే -మాధవ సేవ. యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షులు కాగితాల మధు

-కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టౌన్ ఎస్ఐ హరిప్రసాద్




**వనపర్తి, జనవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన సొనాయిల శ్రీనివాసులు వర్ధంతి సందర్భంగా తన కూతుళ్లు యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా టౌన్ ఎస్ఐ ముఖ్యఅతిథిగా టౌన్ ఎస్సై హరిప్రసాద్ మరియు ట్రాఫిక్ ఎస్ఐ సురేందర్ ఇద్దరు కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎస్సై సురేందర్ మాట్లాడుతూ రక్తదానం మహాదానం. ప్రతిరోజు ఎంతోమంది గర్భిణి స్త్రీలు, తల సేమియా, డయాలసిస్,క్యాన్సర్ రకరకాల కారణాల వల్ల బ్లడ్ దొరకక చాలా అవస్థలు పడుతున్నారు. యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలు రక్తదానం చేయడం చాలా గొప్ప విషయమని తెలిపారు.మనిషిగా పుట్టడం గొప్పకాదు సాటి మనిషి ప్రాణాలలో కాపాడాలని అందుచేత ఆరోగ్యవంతమైన యువతి యువకులు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ హరిప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ సురేందర్,యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గొబ్బూరు నవీన్,జిల్లా ఆర్ఎంఓ, శోభారాణి ఉమారాణి కుటుంబ సభ్యులు మరియు ల్యాబ్ టెక్నీషియన్స్ రమేష్, లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు సమాజం కోసం పనిచేయాలి

- భారత జాతీయ మహిళా సమైక్య మాజీ అధ్యక్షురాలు కళావతమ్మ




**వనపర్తి, జనవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో సమాజ మార్పు, మహిళల అభ్యున్నతికి కృషి చేయాలని భారత జాతీయ మహిళా సమాఖ్య ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు కళావతమ్మ పిలుపునిచ్చారు. శుక్రవారం సిపిఐ ఆఫీసులో ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను నిర్వహించారు. సావిత్రి భాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కళావతమ్మ మాట్లాడుతూ1848లో పూణేలో తొలి బాలికల పాఠశాలను ఏర్పాటు చేసి దేశంలోని తొలి మహిళా టీచర్ గా చదువులు చెప్పారన్నారు. 20 పాఠశాలలు స్థాపించి దళితులు బాలికల విద్య కోసం కృషి చేశారన్నారు. స్త్రీ విద్య ద్వారా దేశ పురోగతి సాధ్యమవుతుందని భావించారన్నారు. కుల వివక్ష, అంటరానితనం, మూఢనమ్మకాలు, స్త్రీ విద్య కోసం ఎన్నో అవాంతరాలను ఎదుర్కొని పనిచేశారని ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 3 ఆమె జన్మదినం సందర్భంగా రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించటం హర్షనీయమన్నారు. సిపిఐ జిల్లా నేత గోపాలకృష్ణ సావిత్రిబాయి పూలే చరిత్రను వివరించారు. వనపర్తి పట్టణ కన్వీనర్ జయమ్మ కో కన్వీనర్ శిరీష, నాయకులు జయశ్రీ, శ్రీదేవి, జ్యోతి, నాగమణి, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీ రామ్, శ్రీహరి, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సావి త్రీబాయి పూలే కి మాజీ మంత్రిని వాళులు



**వనపర్తి, జనవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుసావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిబి.ఆర్.ఎస్ నాయకులతో కలసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజములో మూఢనమ్మకాలు,రుగ్మతలని,నిరక్షరాస్యతపట్ల అవగాహన కలిగి పట్టుదలతో చదివి భర్త జ్యోతిరావుపూలేసహకారముతో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా బాధ్యతలు నిర్వహించి మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయురాలు సావిత్రీబాయి పూలే అని కొనియాడారు. మాజీ మంత్రి వెంట గట్టు యాదవ్ ,వాకిటి శ్రీధర్, రమేష్ గౌడ్ ,నందిమల్లఅశోక్ ,కురుమూర్తి యాదవ్ ,జత్రు నాయక్ , ప్రేమ్ నాథ్ రెడ్డి ,కౌన్సిలర్ కంచ రవి ,సూర్యవంశం గిరి ,చిట్యాల రాము , జోహెబ్ హుసేన్, మాజీ సర్పంచులు గౌడ నాయక్ జయరాములు నారాయణ నాయక్ ముద్దు సార్ నాయకురాలు సాయి లీల, కవిత లక్ష్మణ్ బాబు, శివ , అఖిల్, తోట శీను తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్ నాయకులు బాలకృష్ణకి మాజీ మంత్రి నివాళులు



**వనపర్తి, జనవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** ఒకటవ వార్డు బి.ఆర్.ఎస్ నాయకులుబోయిని.బాలకృష్ణ(చంటి) ఇటీవలి ప్రమాదానికి గురై మరణించారు.ఇట్టి విషయం తెలుసుకున్న లిమాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో పార్థివదేహాన్నికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అయన వెంట గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమాల్ల.శారద అశోక్,కె.లక్ష్మినారాయణ,బండారు.కృష్ణ, నంది మల్ల. రమేష్,ఎం.డి.గౌస్,బాలు నాయుడు ,ధ్యానియాల్, గోకం.శివ, చిట్యాల .రాము,తోట.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మిరాసిపల్లి గ్రామంలో సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు



**వనపర్తి, జనవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)** తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం సావిత్రి భాయి పూలే జయంతి ని మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడంతో మహిళామణులు సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ ప్రజా ప్రభుత్వం మహిళామణులకు పెద్ద పీట ము వేసి ప్రభుత్వం అన్ని రకాలుగా మహిళలకు అవకాశాలను కల్పిస్తు ఆర్థికంగా అభివృద్ధి చేందడానికి, సామాజిక న్యాయం పోందటాము కోసం, మహిళ సాధికారత కోసం పోరాడుతు సందర్భంగా నేడు ప్రభుత్వము మహిళల ఆలోచనలకు అనుగుణంగా సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ఈ సర్కార్ ప్రకటించడం మహిళా ఉపాధ్యాయులు మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో, పాఠశాలలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

# అనాథాశ్రమానికి నిత్యావసర సరుకులు



**షాద్ నగర్, జనవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్):** షాద్ నగర్ పట్టణంలోని అయ్యప్ప కాలనీలో గల నవోదయ వృధాశ్రమంలోని వృద్దుల కోసం నిత్యావసర సరుకులను, టోపీలను ఆశ్రమం నిర్వాహకులు రంగారెడ్డికి అందజేసినట్లు షాద్ నగర్ బజాజ్ ఫైనాన్స్ సిబ్బంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బజాజ్ ఫైనాన్స్ సిబ్బంది రాజశేఖర్, కేశవులు, ప్రవీణ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పోతుగంటి అశోక్



**కడ్తాల్, జనవరి 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** కడ్తాల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్ ఈరోజు ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డిని హైదరాబాద్‌లో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. పోతుగంటి అశోక్ మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధిస్తుందని, ఈ సంవత్సరం అంతా అనుకూలంగా జరగాలని దేవుని ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈర్లపల్లి జగన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి

-క్యాండిల్స్ తో నివాళులర్పించిన బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జనవరి 03(నీలగిరి ఎక్స్ ప్రెస్):** షాద్ నగర్ పట్టణంలోని ఎస్టీ కాలేజ్ హాస్టల్ లో సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సావిత్రి బాయి పూలే దేశానికి తొలి మహిళా ఉపాధ్యాయురాలని వారన్నారు. ఎన్నో అవమానాలను ఎదుర్కొని పేద మహిళలకు పాఠశాలలు ఏర్పాటు చేసి చదువు చెప్పిన మహనీయురాలని ఆమెను స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు అన్నారు.

# అందరికీ న్యాయ సేవలు అందించడమే లక్ష్యం

**-వనపర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్.సునీత**




**వనపర్తి, జనవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** సమాజంలోనే ప్రజలందరికీ మెరుగైన న్యాయ సేవలు అందించడమే న్యాయ సేవాధికార సంస్థ లక్ష్యం అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం.ఆర్.సునీత అన్నారు . శుక్రవారం వనపర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పారా లీగల్ వాలంటీర్ల శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.చట్టం దృష్టిలో అందరూ సమానులే అని, అన్ని వర్గాల ప్రజలకు అత్యుత్తమ సేవలను అందించడం కోసం జిల్లాలో ఏర్పాటు అయినా నూతన ఎం పానల్డ్ పారాలిగల్ వాలంటీర్లకు వివిధ చట్టాలపై శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ వర్గాల వారి ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ వి.రజని పారాలిగల్ వాలంటీర్ల పథకాలు, న్యాయ సేవలు, న్యాయ సేవాధికార సంస్థ పథకాలు, బాధితుల పరిహార పథకం తదితర అంశాలను గురించి అవగాహన కల్పించారు. చీఫ్ లీగల్ ఎయిర్ డిఫెన్స్ కౌన్సిల్ ఎన్.బాల నాగయ్య ప్రాథమిక హక్కులు, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు మోహన్ కుమార్ యాదవ్ ఎస్టీ ఎస్సీ అట్రాసిటీ ఆక్ట్, సీనియర్ న్యాయవాది వి .నాగేశ్వర్ రాజ్యాంగం, న్యాయవాది కృష్ణవర్ధన్ రెడ్డి ఆస్తి హక్కుల గురించి మరియు న్యాయవాది రమణ ఆర్టికల్ 39 ( A ), సఖి కేంద్రం లీగల్ కౌన్సిల్ డి.కృష్ణయ్య కుటుంబ పరమైన చట్టాల గురించి మరియు స్పెషల్ పబ్లిక్ ప్రాస్టిట్యూటర్ టి.శ్రీనివాసచారి లేబర్ ఆక్ట్ గురించి, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులైన జి.ఉత్తరయ్య, ఎం.శ్రీదేవి,ఎం.రఘు వివిధ చట్టాలపై మాట్లాడి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు, పారా లీగల్ వాలంటీర్లు, డీఎహెచ్వో ఆఫీసుకు సంబంధించిన ఆశా వర్కర్లు సిబ్బంది, కోర్టు సిబ్బంది మరియు లోక్ అదాలత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలపై విస్తృత దాడులు: 8 కేసులు నమోదు



**ఆమనగల్లు, జనవరి 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గుడుంబా రహిత, మత్తుపదార్థ రహిత, గంజాయి రహిత తెలంగాణ లక్ష్యం సాధనలో భాగంగా ప్రోహిబిషన్ %డ% ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది విస్తృత దాడులు నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నాటు సారా తయారు చేసిన, అమ్మిన, నిల్వ ఉంచుకున్న వారిపై చట్టరీత్య చర్యలు తప్పవని ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బద్యానాద్ చౌహాన్ తెలిపారు. శుక్రవారం ఆమనగల్లు ఎక్సైజ్ పరిధిలోని కడ్తాల్ మండలంలో నిర్వహించిన దాడుల్లో మొత్తం 8 కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. పల్లె చెలక తండా, వాసుదేవ్ పూర్, కొర్ర కుంట తండాలో 550 లీటర్ల నానబెట్టిన బెల్లం, 40 కిలోల బెల్లం, 10 కిలోల పట్టిక, 22 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకొని, సంబంధిత ప్రాంతాల వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. పాత్లావత్ జ్యోతి, దీపావత్ పూరియా, దీపావత్ లక్యా, సబావత్ లక్ష్మి, సబావత్ నేజీ తదితరులను తహసీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐలు కృష్ణ ప్రసాద్, స్వప్న, సిబ్బంది శంకర్, నర్సింహా, సురేష్ బాబు, బాబు, దశరథ్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలను మోసగించడంలో టిఆర్ఎస్ కాంగ్రెస్ రెండు ఒకటే

**-సంక్రాంతి తర్వాత ప్రభుత్వంపై సమరమే**
**-బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్**




**వనపర్తి, జనవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)** శుక్రవారం బిజెపి వనపర్తి జిల్లా సంస్థాగత ఎన్నికల కార్యశాల-2025, బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు ఒకే విధంగా ప్రజలను మోసం చేస్తున్నాయని అన్నారు. ప్రభాకర్ గారు ఈ సంక్రాంతి తర్వాత ప్రభుత్వంపై సమరానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. దేశంలో బిజెపి ముఖ్యమంత్రులు 25, 20, 15, 10 సంవత్సరాలుగా నిర్విరామంగా పాలన కొనసాగిస్తున్నారని, ఇది బిజెపి పార్టీ బూత్ కమిటీ, మండల, జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ కమిటీల అనుసంధానంతో సాధ్యమైందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి సారధ్యంలో భారత విదేశీ దౌత్య విధానం అత్యుత్తమంగా ఉందని, ప్రపంచ దేశాలు భారత్లో పెట్టుబడులకు సుముఖంగా ఉన్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కమిటీలు, కేసులు విచారణ పేరిట కాలయాపన తప్ప ఆరు గ్యారెంటీల మాటున ఇచ్చిన 420 హామీలు అమలు కాకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీని మట్టి కల్పించే విధంగా బిజెపి విజయం సాధించబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా రిటర్నింగ్ అధికారి రాజేందర్రెడ్డి, జిల్లా అధ్యక్షులు డి. నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి, సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి. శ్రీశైలం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. రామన్ గౌడ్, ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు చిత్తారి ప్రభాకర్, యువమోర్చా కదిరే మధు, జిల్లా నాయకులు వెంకటేశ్వర రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, పెద్దిరాజు, బోయల రాము, మనివర్ధన్, ముప్పూరి చెన్నయ్య, అశ్విని రాధ, రాజశేఖర్ గౌడ్, ఎండి ఖలీల్, రవి నాయక్, మండల అధ్యక్షులు బచ్చు రాము, సంద వెంకటేష్, కావలి తిరుపతయ్య, బుచ్చిబాబు గౌడ్, తిరుపతిరెడ్డి, అజయ్ గౌడ్, విష్ణువర్ధన్, కంచి ఆంజనేయులు, నారాయణ, రాయ రాయన్న, నవీన్ చారి, విజయసాగర్, ఎద్దుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో కడ్తాలలో నూతన ప్రాథమిక సహకార సంఘం ఏర్పాటు



**కడ్తాల్, జనవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్):** నూతనంగా ప్రాథమిక సహకార సంఘం ఏర్పాటుకు రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య, డిసిఓ సుధాకర్ ఆధ్వర్యంలో చర్యలు కొనసాగుతున్నాయి. గంప వెంకటేష్ గుప్తా, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్ మరియు కడ్తాల్ సింగల్ విండో చైర్మన్, తెలంగాణ రాష్ట్ర స్టేట్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుకు నివేదిక అందజేసి, కడ్తాల మండల కేంద్రంలో ప్రాథమిక సహకార సంఘం ఏర్పాటు చేయాలని సూచించారు. రంగారెడ్డి డిసిసిబి, డిసిఓ అధికారుల పిలుపుమేరకు, ఆమనగల్లు ప్రాథమిక సహకార సిబ్బందితో కలిసి గంప వెంకటేష్ గుప్తా కార్యాచరణ చేపట్టారు.
కడ్తాల మండల కేంద్రంలో నూతన ప్రాథమిక సహకార సంఘం ఏర్పాటుకు సహకరించిన వారిని సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పిఎసిఎస్ చైర్మన్ చంద్రశేఖర్, తలకొండపల్లి మండల పిఎసిఎస్ వైస్ చైర్మన్ రవి, డైరెక్టర్లు వెంకట్ రామ్ రెడ్డి, డాక్టర్ శ్రీను, సీఈవో దేవేందర్, పిఎసిఎస్ సిబ్బంది పద్మాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కె.వి.యన్ రెడ్డిని కలిసిన వంగూరు మండల యూత్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్



**వంగూరు, జనవరి 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** : వంగూరు మండల కేంద్రంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో వంగూరు మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్గా ఎన్నికైన నారమోని చంద్రశేఖర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కెవిన్ రెడ్డి పాల్గొన్నారు. కెవిన్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి తప్పకుండా పదవులు వస్తాయని, ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని, పార్టీ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇస్తామని అన్నారు. ఎలాంటి ఒత్తుల గురికాకుండా పార్టీ కోసం పని చేయాలని, ఏదో ఒక రోజు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని వివరించారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఈ అవకాశం కల్పించిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కెవిన్ రెడ్డి, వంగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

# సావిత్రిబాయి చిత్రపటానికి ఘనంగానివాళ్లు అర్పించిన ఎమ్మెల్యే

**-నిమ్న వర్గాల అభ్యుదయానికి ఆమె ఎంతో కృషి చేశారు**
**-వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**




**వనపర్తి, జనవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** వనపర్తి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిఘనంగా నివాళ్లుఅర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వారు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3%-% 1897 మార్చి 10 భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్యగా కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలనుప్రారంభించింది.కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి శ్రీమతి సావిత్రిబాయి పూలే ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మార్కెట్ కమిటీ చైర్మన్ వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త వనపర్తి పట్టణ అధ్యక్షులు మున్సిపల్ కౌన్సిలర్స్ మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టీజేఎస్ వనపర్తి జిల్లా యువజన అధ్యక్షునిగా కుప్పిరెడ్డి సాయి కుమార్ రెడ్డి నియామకం




**వనపర్తి, జనవరి 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వనపర్తి జిల్లా టీజేఎస్ పార్టీ జిల్లా యువజన అధ్యక్షునిగా కుప్పిరెడ్డి సాయి కుమార్ రెడ్డి నియమితులయ్యారు. ప్రొఫెసర్ కోదండరాం పార్టీ అధ్యక్షుని ఆదేశాల మేరకు, వనపర్తి జిల్లా అధ్యక్షుడు ఖాదర్ పాష ఈ నియామకం చేశారు. సాయి కుమార్ రెడ్డి మాట్లాడుతూ, యువజన అధ్యక్షునిగా నియమించినందుకు పార్టీ నాయకులకు, ముఖ్యంగా ప్రొఫెసర్ కోదండరాం, జిల్లా అధ్యక్షుడు ఖాదర్ పాషకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారి నమ్మకాన్ని నిలబెట్టేందుకు, పార్టీకి తన వంతు సహాయంగా ఎప్పుడూ ముందుంటానని, మండలానికి మరియు జిల్లాకు అన్ని విధాలుగా సేవలందించనికే ముందుంటానని తెలిపారు.

# వెల్దండలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**వెల్దండ, జనవరి 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెల్దండ మండలంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం కూడా జరిపారు.
సావిత్రిబాయి పూలే 1848లోనే దేశంలో విద్య ఉద్యమం ప్రారంభించిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలు. ఆమె దళితుల స్త్రీల పట్ల విద్యా వ్యాప్తికి కృషి ప్రారంభించినప్పుడు వయసు 18 ఏళ్లు మాత్రమే.
సావిత్రిబాయి పూలే చేసిన కృషి ఫలితంగా ఈరోజు మహిళలు విద్యావ్యవస్థలో రాకెట్ తరహాలో దూసుకుపోతున్నారు. మహిళలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని ఆలూరి ప్రవీణ్ వివరించారు.
ఈ కార్యక్రమంలో కల్వకుర్తి అసెంబ్లీ ఇన్చార్జి ఎట్టి ఆంజనేయులు, అసెంబ్లీ అధ్యక్షులు ధన్నారం బాలు, కల్వకుర్తి మండల ఇన్చార్జి కావలి మహేష్, వెల్దండ మండల అధ్యక్షుడు రమేష్, ఆలూరి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జంగిలి యాదగిరి



**వెల్దండ, జనవరి 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెల్దండ మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి ఈరోజు హైదరాబాద్ నంది నగర్‌లోని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో సన్మానం చేశారు. జంగిలి యాదగిరి మాట్లాడుతూ, 2025 సంవత్సరంలో అంతా మంచి జరగాలని, బిఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో అఖండ మెజార్టీ కైవసం చేసుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నానని తెలిపారు. కటీఆర్ స్పందిస్తూ, ఈ సంవత్సరం మనకు అనుకూలంగా ఉంటుందని, స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా వస్తాయని వివరించారు.

# వెల్దండలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**వెల్దండ, జనవరి 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెల్దండ మండలంలోని ఆదర్శ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని కూడా ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్రీధర్ మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే గొప్ప సంఘసంస్కర్త అని, దేశానికి మొట్టమొదటి ఉపాధ్యాయురాలని, మహిళ అభివృద్ధికి తోడ్పడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ సందర్శించిన దేశినేని పండిత్ రావు



**కల్వకుర్తి, జనవరి 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్వకుర్తి పట్టణ పరిధిలోని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ టెలికం అడ్వైజర్ కమిటీ సభ్యుడు దేశినేని పండిత్ రావు ప్రజా పాలనలో భాగంగా ఈరోజు ఉదయం 4:45 గంటలకు వ్యవసాయ మార్కెట్ ను సందర్శించారు.
మార్కెట్ యార్డ్‌లో పర్యటిస్తూ, రైతులు మరియు ఏజెంట్లను కలిశారు. కూరగాయల కనుగొనలను పరిశీలించి, కమిషన్ పది రూపాయలు ఉంటే, రెండు రూపాయలు తగ్గించి ఎనిమిది రూపాయలు మాత్రమే తీసుకోవాలని ఏజెంట్లకు సూచించారు. ప్రతి సరుకు నాణ్యత ఉండేటట్లు చూడాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల మరియు రైతు సంక్షేమ పట్ల కృత నిశ్చయంతో ముందుకు సాగుతుందని, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ ను అభివృద్ధి పథంలో నడిపించాలని తెలిపారు.

# చారకొండలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**చారకొండ, జనవరి 3 (నీలగిరి ఎక్స్ప్రెస్)**
చారకొండ మండల పరిధిలోని జూపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. సత్య హరిచంద్ర ఫెడరేషన్ చైర్మన్ జూపల్లి రాములు యాదవ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంఈఓ ఝాన్సీ, ఉపాధ్యాయులు సుకన్య, వరలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు అల్లాజి, అల్లాజి నారాయణ తదితరులు పాల్గొన్నారు. మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు.

# వెల్దండ విద్యాభివృద్ధికి ఐదు కోట్ల మంజూరు

**వెల్దండ, జనవరి 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా వెల్దండ మండలానికి ఐదు కోట్ల రూపాయలు విద్యాశాఖ మంజూరు చేసింది. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పత్రికాముఖంగా ఈ విషయాన్ని తెలిపారు. వెల్దండ మండల కేంద్రంలోని పాఠశాలలకు ఈ నిధులు కేటాయించారు. ఎంపీపీఎస్ బాలికల పాఠశాలకు 10 లక్షలు, ఎంపీపీ ఎస్ (ఎంఆర్సి) పాఠశాలకు డ్రైవింగ్ డైనింగ్ హాల్ మరియు మూత్రశాలలకు 20 లక్షలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వంటగది మరియు మూత్రశాలలకు 20 లక్షలు, జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలకు వంటగది మరియు కాంపౌండ్ వాల్ కు 70 లక్షలు, ఆదర్శ పాఠశాలకు వంటగది మరియు మూత్రశాలలకు 50 లక్షలు, కస్తూరిబాయి గాంధీ పాఠశాలకు వంటగదిలకు 100 లక్షలు, ఎస్సీ గురుకుల బాలికల పాఠశాలకు వంటగదిలకు మరియు అండర్ డ్రైనేజీకి 50 లక్షలు కేటాయించారు. మొత్తం ఐదు కోట్ల రూపాయలు విద్యాశాఖ మంజూరు చేయడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# తాండ్ర పాఠశాల అభివృద్ధికి ఐదు కోట్ల మంజూరు



**కల్వకుర్తి, జనవరి 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: కల్వకుర్తి మండల పరిధిలోని తాండ్ర గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేశారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, తాండ్ర గ్రామ ప్రజలు, కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు కాయితి విజయకుమార్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాయితి విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మనసున్న మహారాజు అని కితాబు ఇచ్చారు. ముఖ్యమంత్రి మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

# సావిత్రిబాయి పూలే జయంతి లో పాల్గొన్న సొంటిరెడ్డి పున్నారెడ్డి




**వెల్దండ, జనవరి 3 (నీలగిరి ఎక్స్ప్రెస్)**
బాలికా విద్య కోసం విశేష కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని, శ్రీ ఎస్పీఆర్ గ్లోబల్ స్కూల్ ఛైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా, సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సావిత్రిబాయి ఫులే పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆమె ఆశయాలను సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. సావిత్రిబాయి జయంతిని పురస్కరించుకొని, సొంటిరెడ్డి పున్నారెడ్డి పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో సావిత్రి బాయి ఫూలే జయంతి వేడుకలు



**కుత్బుల్లాపూర్, జనవరి 3 (నీలగిరి ఎక్స్ప్రెస్):**
కుత్బుల్లాపూర్ 128 డివిజన్ శ్రీనివాస్ నగర్‌లో సావిత్రి బాయి పూలే 194వ జయంతి వేడుకలను తెలంగాణ బీసీ మహిళ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, సావిత్రి బాయి పూలే మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త అని, ఆమె స్త్రీవాద ఉద్యమానికి మార్గదర్శకురాలిగా పరిగణించబడుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్ ముదిరాజ్, ఆల్ ఇండియా దళిత సేన అధ్యక్షులు డా. అవిజె జేమ్స్, మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ మీర్జా సుల్తాన్ ఫలారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# కమలాకర్ జన్మదిన వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, జనవరి 3 (నీలగిరి ఎక్స్ప్రెస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 - గాజుల రామారం డివిజన్ హెచ్ఏఎల్ కాలనీలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, అడ్వకేట్ కమలాకర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై, అడ్వకేట్ కమలాకర్ తో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, పాక్స్ డైరెక్టర్ పరిషే శ్రీనివాస్ యాదవ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, గాజుల రామారం డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బైకును ఢీ కొట్టిన ఆర్టీసి బస్సు

## అక్కడే ప్రాణాలు కోల్పోయిన వ్యక్తి




**షాద్ నగర్, జనవరి 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
షాద్ నగర్ చంద్రయనిగూడ వద్ద, మోటార్ సైకిల్‌పై వెళ్తున్న నరసింహులు (ఎల్లయ్య) అనే 60 ఏళ్ల వ్యక్తి పీర్ల గ్రామానికి చెందినవారిగా గుర్తించారు. నర్సప్పగూడ నుండి షాద్ నగర్‌కు వస్తున్న నరసింహులు చంద్రయనిగూడ వద్ద TG06 T 0736 నంబర్ కలిగిన ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. తక్షణమే స్పందించిన పోలీసులు, దర్యాప్తు ప్రారంభించారు.

# పానీపూరి వ్యాపారికి జీఎస్టీ డిపార్ట్‌మెంట్ ఝలక్


Office of the State Tax Officer,
?. Dated: 17.12.2024

**Summons to appear in person and to produce documents**

(Issued under the provisions of Section 70 of the Tamil Nadu Goods and Services Tax Act, 2017 and the Central Goods and Services Act, 2017)

To, Notice to Panipuri Vendor

[redacted]

***

Whereas, based on the reports received from RazorPay and Phonepe, you have received UPI payments for outward supply of Goods/Services, and the payments received for the years 2021-22, 2022-23 and 2023-24 are as below:

| Year | Payments Received |
|---|---|
| 2023-24 | Rs. 40,11,019/- |

2. Whereas, further analysis shows that you have not registered under the provisions of the TNGST Act, 2017 read with relevant CGST Act, 2017.

3. Whereas the statutory provisions relevant to registration provisions under TNGST/CGST Act, 2017 is shown as below:

*As per subsection (1) of section 22 of the TNGST / CGST Act, 2017, every supplier with aggregate turnover of Rs.20 lakhs in a financial year shall be liable for registration. Further, as per sub-section (2) of section 23 of the TNGST/CGST Act, 2017, the Government, by notification have exempted any person, upto Rs.40 lakhs, who is engaged in exclusive supply of Goods from obtaining registration.*

*Furthermore, supplying goods/services without obtaining GST registration even after crossing the threshold limit is an offence, liable to be penalised under section 122(1)(xi) of the TNGST Act, 2017 that extends to Rs.10,000 or 10% of the tax due, whichever is higher.*

**తమిళనాడు, జనవరి 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** పానీపూరి వ్యాపారికి జీఎస్టీ డిపార్ట్‌మెంట్ నుండి ఝలక్ తగిలింది. ఆ వ్యాపారి ఏడాదికి రూ.40 లక్షలు సంపాదిస్తున్నాడని పన్ను నోటీసులు జారీ అయ్యాయి. ఫోన్‌పే, రేజర్‌పే రికార్డుల ఆధారంగా నోటీసులు జారీ చేశారు. జీఎస్టీ నిబంధనల ప్రకారం, ఏడాదికి 20 లక్షల టర్నోవర్ కలిగిన వ్యాపారికి జీఎస్టీ నమోదు తప్పనిసరి. అయితే, ఆ పానీపూరి వ్యాపారి రూ.40 లక్షలు సంపాదించడంతో జీఎస్టీ నమోదు చేసుకోవాలని ఆదేశించారు. లేకపోతే, రూ.10 వేల జరిమానా లేదా టర్నోవర్‌లో 10% వరకు జరిమానా విధించబడవచ్చు. ఇది తమిళనాడులో చోటు చేసుకున్న ఆసక్తికర పరిణామం.

# చదువుల తల్లి సావిత్రీ..!

**యాచారం,జనవరి 03 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

చదువుల తల్లీ వందనమమ్మా
సావిత్రి బాయీ వందనమమ్మా
నేటి బాలలే రేపటి పౌరులూ...!
అన్నది మేము సాధిస్తమమ్మా..!!
//చదువు//
జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో
అర్ధాంగిగా నీవు నడిచినావమ్మా
చీదరించిన బడుగు జీవితాలల్లో
చిరుదీపమయ్యి వెలిగినావమ్మా
//చదువు//
వస్తుంటే పోతుంటే పేడజల్లంగా
ఈసడించక నీవు సాగిపోయావు
సాటుమాటుంగానే పెంకుటిలల్లో
పొగసూరిపోయిన వంటగదులల్లో
//చదువు//
కులమునెంచలేదు మతమునెంచలేదు
స్త్రీమూర్తులకు నీవు చదువునేర్పినావు
దేవుళ్ళ వద్ద అందరు సమానమన్నారు
సమసమాజ స్థాపనకు నడుము గట్టిరో
//చదువు//
నాడు సత్యశోధక సంస్థ స్థాపించారు
సావిత్రి పూలేలు చరితల్లో నిలిచారు
అంబవాడలోని అంబేద్కరయ్యకు
రాజ్యాంగ రచనలో కాంతి కారకులు
//చదువు//
బడిలోన మిము తలుచుకుంటమో
మా పుస్తకాలల్లో చదువుకుంటమో
మా యునిఫాంల్లో చూసుకుంటమో
మా కంచముల్లో తలుచుకుంటము
//చదువు//
ఇంటింటికీ మిమ్ముల పూజిస్తమో
వాడవాడల్లోన నిలుపుతుంటమో
మేం లోకమంతట చాటి చెబుతమో
మీ కీర్తి ప్రతిష్టలు బహు నిలుపుతం

డా”జోగు కృష్ణయ్య రంగారెడ్డి జిల్లా



## మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

**గద్వాల జిల్లా బ్యూరో, జనవరి03 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** ప్రముఖ సంఘ సేవకురాలు, మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం మల్దకల్ మండలం విద్యాశాఖ అధికారి సురేష్ ఆధ్వర్యంలో మల్దకల్ జెడ్పీహెచ్ఎస్ లో సావిత్రి బాయి పులే చిత్రపటానికి పులమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంఈఓ ఆధ్వర్యంలో సీనియర్ మహిళా ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయులైన కేవీ జ్యోతి, ఎన్.సుజాత, బి.శుభలను సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సురేష్ మాట్లాడుతూ.. స్త్రీల విద్య కోసం అహర్నిశలు శ్రమించిన గొప్ప సంఘ సేవకురాలు సావిత్రిబాయి పూలే అని, కేవలం విద్యా ద్వారా మాత్రమే సమాజంలోని అసమానతలను తగ్గించవచ్చని నమ్మి స్త్రీల కోసం అనేక పాఠశాలలు స్థాపించిన సంఘసంస్కర్త అని వారి సేవలను కొనియాడారు.

# విద్యారంగ భవిష్యత్తుపై చర్చించేందుకు ముఖ్యమంత్రి మరియు ఉన్నతాధికారులు, ప్రముఖులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు






## టీఆర్ఎస్ఎంఏ





**హైదరాబాద్, జనవరి 3(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ప్రతినిధి బృందం హైదరాబాద్‌లోని సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి గౌరవించింది. ఈ ప్రతినిధి బృందం గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, టరోడ్ల మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ మరియు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో సహా పలువురు ప్రముఖులతో కూడా సంభాషించారు. ముఖ్యమంత్రి సలహాదారు శ్రీ వేము నరేంద్ర రెడ్డి గారు, ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (విద్యా శాఖ) శ్రీధర్, మరియు సాంకేతిక విద్య కమిషనర్ శ్రీమతి దేవసేన మామ్. టీఆర్ఎస్ఎంఏ ప్రతినిధి బృందంలో రాష్ట్ర అధ్యక్షుడు సాదుల మధుసూధన్, ప్రధాన కార్యదర్శి ఎన్.రమేష్ రావు, కోశాధికారి పి.రాఘవేంద్రరెడ్డి, ఎన్నికల సంఘం చైర్మన్ నారాయణరెడ్డి, సీనియర్ సభ్యులు కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, సతీష్, ప్రభాకర్ రెడ్డి, గుల్షన్, రాజేష్ ఉన్నారు. తెలంగాణలో విద్యారంగ భవిష్యత్తును రూపొందించాలనే అంశంపై ఈ సమావేశం జరిగింది. చర్చలు సహా అనేక రకాల సమస్యలను ప్రస్తావించాయి. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో విద్య నాణ్యతను మెరుగుపరచడం. విద్యా సంస్థలు మరియు విద్యావేత్తలు ఎదుర్కొంటున్న కీలక సవాళ్లను పరిష్కరించడం. విద్యార్థుల కోసం సమగ్రమైన మరియు సమగ్రమైన అభివృద్ధిని ప్రోత్సహించడానికి విధానాలను బలోపేతం చేయడం. ఈ సహకార ప్రయత్నం విద్యా ప్రమాణాలను మరియు టీఆర్ఎస్ఎంఏ ను అభివృద్ధి చేయడానికి నిబద్ధతను సూచిస్తుంది. తెలంగాణలోని ప్రతి బిడ్డ నాణ్యమైన అభ్యాస అవకాశాలను పొందుతున్నాడని రింగ్. పాఠశాలలు, అధ్యాపకులు మరియు విద్యార్థులకు మద్దతు ఇవ్వడం మరియు సాధికారత కల్పించడం కోసం టీఆర్ఎస్ఎంఏ దాని లక్ష్యంలో స్థిరంగా ఉంది. తెలంగాణాలో ఉజ్వలమైన విద్యా భవిష్యత్తు కోసం వారి మద్దతు మరియు విజన్ కోసం ముఖ్యమంత్రి మరియు ప్రముఖులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్. మధుసూధన్ అధ్యక్షుడు, టీఆర్ఎస్ఎంఏ ఎన్.రమేష్ రావు, టీఆర్ఎస్ఎంఏ ప్రధాన కార్యదర్శి పి.రాఘవేంద్రరెడ్డి కోశాధికారి పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలపై ఆమనగల్‌లో నిరసన




**ఆమనగల్, జనవరి 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)** తెలంగాణ మున్సిపల్ కార్మికుల సమస్యల గురించి 48 గంటల దీక్షకు సంబంధించిన వినతిపత్రం ఆమనగల్ మున్సిపాలిటీ కమిషనర్ వసంత రెడ్డి గారికి ఈరోజు అందజేశారు. రాష్ట్ర పిలుపుమేరకు, ఆమనగల్ ఏరియా సిఐటియు జే పెంటయ్య ఆధ్వర్యంలో ఈ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. జే పెంటయ్య మాట్లాడుతూ, కార్మికులకు కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని, పర్మినెంట్ చేయాలని, ఆంధ్రప్రదేశ్‌లో రూ. 21,000 ఇస్తున్నట్లు తెలంగాణలో కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రైన్ కోట్లు, స్వీకర్లు, సబ్బులు, బట్టలు, కొబ్బరి నూనె ఇతర సామాగ్రిని అందజేయాలని, కార్మికులు మరణిస్తే దహనం మరియు కర్మ కండక్ట్ ఖర్చు కోసం రూ. 30,000 ఇవ్వాలని పేర్కొన్నారు.
అలాగే, కార్మికుల వయసు పైబడిన, అనారోగ్య నికి గురైన లేదా చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం ఇవ్వాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి మున్సిపల్ నాయకులు ఒగ్గు రవి, విజయ్ గోపాల్, పెంటయ్య, అంశమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నెంటూర్ గ్రామంలో హరిహర లిఖిత మహాయజ్ఞం



**వర్గల్(నీలగిరి ఎక్స్ ప్రెస్)** హరిహర లిఖిత మహా యజ్ఞం గ్రామ గ్రామాన నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం నాడు వర్గల్ మండల్ నెంటూర్ గ్రామంలోని హనుమాన్ భక్త బృందం ఆధ్వర్యంలో జరుగునని శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు తెలిపారు. భక్తులందరు ఈ లిఖిత మహాయజ్ఞంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..



**/సంగెం (నీలగిరి ఎక్స్ ప్రెస్)** మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన సంగెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు వేల్పుల కుమారస్వాస్వామి తండ్రి వేల్పుల చేరాలు యాదవ్ ( మల్లికార్జున గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం చైర్మన్ గా కొనసాగిన,ఉత్తమ గొర్రెల పెంపకదారుడు అవార్డు గ్రహీత) ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి .ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటుచేసిన చేరాలు విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం పూలమాల వేసి నివాళు లు అర్పించడం జరిగింది. అదేవిధంగా మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన అల్లం భాస్కర్ రెడ్డి కొద్దిరోజులుగా అనారోగ్యంతో భాదపడుతుండగా శుక్రవారం రోజున మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సారంగపాణి, మాజీ జెడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి, బుక్క మల్లయ్య, గన్ను సంపత్, ధూపతి సమ్మయ్య, ధోనికల మల్లయ్య, మసూద్ అలీ, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే వనితకు విముక్తి సాధ్యమన్న పూలే

**కేసముద్రం, జనవరి 3, (నీలగిరి ఎక్స్ ప్రెస్)** మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో శుక్రవారం తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో యాకాంతం గౌడ్ మాట్లాడుతూ విద్యతోనే వనితకు విముక్తి సాధ్యమన్న సామాజిక స్ఫూర్తితో ఉపాధ్యాయురాలిగా మారి అణగారిన జీవితాలకు అక్షరాలను పరిచయం చేసిన అక్షర జ్యోతి,బడుగుల బ్రతుకుల్లో చైతన్యం నింపిన తేజో మూర్తి,ఆడపిల్లల పట్ల వివక్షను నిరసించిన పోరాట స్ఫూర్తి సావిత్రిబాయి పూలే అన్నారు.దళిత,బహుజన,స్త్రీ జనోదరణకు,మహిళా విద్యకు తన జీవితాన్ని అంకితం చేసిన త్యాగమయి సావిత్రిబాయి పూలే జన్మ దినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహించడం నిజంగా గర్వించదగ్గ విషయం అన్నారు.